పెద్దవూర : పీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

ప్రతి గ్రామంలో వైద్యసేవలు : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

పెద్దవూర/తిరుమలగిరి(సాగర్), జూన్ 9 : పెద్దవూర మండల కేంద్రంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ఆరు పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కేజీబీవీ భవనాన్ని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మండలంలోని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. డీఎంహెచ్‌వో శ్రీనివాస్, డీడీఎంహెచ్‌వో రవి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ కన్వీనర్‌గా బొమ్మిరెడ్డి

వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ , జూన్ 9: బీఆర్‌ఎస్ చౌటుప్పల్ మున్సిపాలిటీ కన్వీనర్‌గా లింగారెడ్డిగూడేనికి చెందిన బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం ఆయన నియామకాన్ని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

- పీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు

మిర్యాలగూడ, జూన్ 9: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు కోరారు. సోమవారం పట్టణంలోని జ్యోతిరావుపూలే భవన్‌లో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన హామీలు అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రమాణాలు పడిపోయాయని, మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసి ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను పెంచి పోషించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ నియంత్రించాలని, విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో వంశీ, అజయ్, రవి, శంకర్, మహేందర్‌రెడ్డి, మనోజ్, అజయ్, అరుణ్ పాల్గొన్నారు.

విద్యార్హతలు లేని సిబ్బందిని తొలగించాలి

- బీసీ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

నల్లగొండ రూరల్ , జూన్ 9 : ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా బీసీ గురుకులాల్లో కనీస విద్యార్హతలు లేకుండా ఏజెన్సీ ద్వారా నియమించబడిన సిబ్బందిని వెంటనే తొలగించాలని బీసీ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఇలాత్రిపాఠికి ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి మాట్లాడుతూ.. ల్యాబ్ అటెండర్ ఉద్యోగానికి ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూప్ చదివి ఉండాల్సి ఉన్నప్పటికీ, కనీసం పదో తరగతి చదవని వ్యక్తులను ల్యాబ్ అటెండర్, అటెండర్లుగా వీఎల్ మార్కెటింగ్ ఏజెన్సీ ద్వారా అక్రమంగా రిక్రూట్ చేశారని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మార్గం సతీశ్‌కుమార్, విజయకుమార్, దీకొండ నవీన్, రాజు, ఉపేందర్ పాల్గొన్నారు.

10 నుంచి అయ్యప్ప ఆలయ బ్రహ్మోత్సవాలు

చౌటుప్పల్, జూన్ 9: పట్టణకేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్పస్వామి ఆలయ పదవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఈనెల 10,11 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇప్పటికే దేవాలయాన్ని సుందరీకరించి ఉత్సవాలకు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గుప్తా, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, సుర్వి నర్సింహ్మాగౌడ్, తిరందాసు జగన్, అంతటి రాము గౌడ్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

ఒరిజినల్ స్టడి సర్టిఫికేట్స్ పోయినవి
సిరిసాల సుజాత, D/o. మల్లయ్య, R/o.జంగాలవారిగూడెం, H/o.గుంటిపల్లి, నిడమనూరు (మం), నల్లగొండ (జి),TS నా యొక్క ఒరిజినల్ SSC Memo, Inter memo, B.Tech (OD, PC, CM) Bonafide సర్టిఫికేట్స్ మరియు TC's, Passport జంగాలవారి గూడెం నుండి నిడమనూరుకు బైక్‌పైన ప్రయాణిస్తుండగా పోయినవి. దొరికినవారు సంప్ర||9440734853.
NLG

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777625, 9182777635		దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777630	చౌటుప్పల్: 9182777638

బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటాం

- తుమ్మిడిహట్టిని పూర్తిచేస్తాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

మిర్యాలగూడ, జూన్ 9 : గోదావరి జలాలపై ఏపీ ప్రభుత్వం నిర్మించే బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బనకచర్ల ప్రాజెక్టు విషయంపై కోర్టుకు వెళ్తామని, కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని వెల్లడించారు. తుమ్మిడి హట్టి ప్రాజెక్టును పూర్తి చేసి 16 లక్షల ఎకరాలకు నీళ్లు అందిస్తామని స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నట్లు చెప్పారు. రూ.22వేల కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటుచేస్తున్నామని, ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్లు కేటాయించనున్నామని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడాదిలోనే రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి రూ.1600 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మాడ్గులపల్లి నుంచి ఆగామోత్కూర్, మామిడాల మీదుగా నకిరేకల్ వెళ్లేందుకు రూ.60కోట్లతో రింగ్‌రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ ఉన్నారు.

బిల్లుల తనిఖీలో పాల్గొన్న అడిషనల్ డీఆర్డీవో నవీన్

'ఉపాధి' బిల్లుల తనిఖీ

నార్కట్‌పల్లి జూన్ 9 : మండలంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల బిల్లులను అడిషనల్ డీఆర్డీవో నవీన్ సోమవారం తనిఖీ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి మండల వ్యాప్తంగా 154 పనులు చేపట్టి రూ.4.10కోట్లు ఖర్చుచేశారు. రూ.21 లక్షల సామగ్రి కొనుగోలు చేశారు. సామాజిక బృందం 10 రోజుల పాటు గ్రామాల్లో పర్యటించి ఉపాధి పనులు అమలు తీరుపై సమీక్షించారు. కార్యక్రమంలో డీవీవో వేణుగోపాల్, ఏవీవో గౌతమి, ఎంపీడీవో ఉమేశ్, ఎంపీఓ సుధాకర్, ఏపీఓ యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు, క్లస్టర్లు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

- ఎంపీడీవోలకు వినతిపత్రాల అందజేత

నల్లగొండ ఎంపీడీఓ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

గుర్రంపోడ్,జూన్ 9: రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల జేఏసీ కార్యాచరణలో భాగంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మంజులకు పంచాయతీ కార్యదర్శులు 15 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని టీపీఎస్‌డీఎఫ్ జిల్లా సెక్రటరీ గుండగోని సతీశ్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 నెలల నుండి ప్రభుత్వం నుంచి ఎలాంటి గ్రాంట్ రాకున్నా కూడా పంచాయతీ కార్యదర్శులు తమ జీతాల నుండి ఖర్చు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా ప్రభుత్వ పనులకు తన జీతం డబ్బులు ఖర్చు పెట్టడని తెలియజేశారు. డబ్బులు పెట్టలేక కార్యదర్శులు అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని పెండింగ్ బిల్లులు చెల్లించి, గ్రాంట్ విడుదల చేయాలి అని కోరారు. సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు సామూహిక సెలవులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, సైదులు, జగదీశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్, జూన్ 9 : పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని నల్లగొండ మండల పంచాయతీ కార్యదర్శుల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో వెంకట్‌రెడ్డికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు చెల్లించి గ్రాంట్ విడుదల చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే సామూహిక సెలవులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు రాహెన్‌బేగం, రాజశేఖర్, నారాయణరెడ్డి, జావీద్‌సాయి, మహమూద్, మౌనిక, రేణుక, ఆశ, మంజుప్రియ, సింధు, సంధ్యారాణి, ప్రియాంక, ప్రవీణ్, సునీతరెడ్డి, జానకమ్మ పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయాన్ని నివారించాలి

- మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యుడు సత్యనారాయణ

కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం ఇస్తున్న మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యుడు కొండూరు సత్యనారాయణ

నల్లగొండ రూరల్, జూన్ 9: పట్టణంలోని పానగల్ రోడ్డులోని 3,18,19 వార్డుల్లో తరచూ విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాన్ని నివారించాలని సోమవారం మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యుడు కొండూరు సత్యనారాయణ ప్రజావాణిలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పానగల్ ఫీడర్ నుండి శ్రీనగర్ కాలనీకి ప్రత్యేక ఫీడర్ కోసం వెంటనే 11 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కాలనీల్లో లోవోల్టేజీ సమస్య పరిష్కరించి, విరిగిపోయిన స్తంభాలు మార్చాలని, మంజూరైన త్రీఫేస్ వైర్ లాగాలన్నారు. 100 కేవీ, 160 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకై ఎలక్ట్రిసిటీ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆయా వార్డుల్లో మంచి నీటి సమస్య పరిష్కారం కోసం అమృత స్కీం కింద పైపులైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు అశోక్, యాదయ్య, దశరథ, వెంకన్న, పెద్దులు, నరసింహ, శివ, శ్రీను, సైదులు, గిరి, కవిత ఉన్నారు.

విత్తన దుకాణంలో రిజిస్టర్లను పరిశీలిస్తున్న ఏడీఏ వేణుగోపాల్

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఏడీఏ వేణుగోపాల్

నకిరేకల్, జూన్ 9: డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే, విత్తన నియంత్రణ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మునుగోడు ఏడీఏ వేణుగోపాల్ హెచ్చరించారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని పలు విత్తనాల దుకాణాల్లో వ్యవసాయ, డివిజనల్ స్క్వాడ్ బృందం తనిఖీలు నిర్వహించింది. స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, ఇన్‌వాయిస్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విత్తనాల నాణ్యతపై అమలు చేస్తున్న నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, విరుద్ధంగా వ్యవహరించొద్దని ఆదేశించారు. డీలర్లు సంతోష్, సైదులు,శేఖర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ గ్రీవెన్స్‌లో వినతుల స్వీకరణ

నల్లగొండ సిటీ, జూన్ 9 : పోలీస్ గ్రీవెన్స్‌డే సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ శరత్‌చంద్రపవార్ 35 మంది బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధి అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.

పంటమార్పిడితో అధిక దిగుబడులు : శాస్త్రవేత్తలు

నిడమనూరు, జూన్ 9 : రైతులు పంట మార్పిడి పాటించి అధిక దిగుబడులు సాధించాలని కంపసాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు లింగయ్య, శ్రీధర్ సూచించారు. 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమంలో భాగంగా సోమవారం సోమవారం బొక్కమంతలపహాడ్‌లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. పంటల సాగులో యూరియా మోతాదు తగ్గించి సేంద్రియ ఎరువులు పెంచాలన్నారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

మిర్యాలగూడ, జూన్ 9: ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని యాద్గార్‌పల్లిలో సోమవారం చోటు చేసుకున్నది. రూరల్ ఎస్‌ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామ పరిధిలోని జంకుతండాలోని రాజీవ్‌నగర్‌కు చెందిన బుడిగపాక శోభ తన కూతురు దివ్య(23)ను నాలుగు ఏండ్ల క్రితం యాద్గార్‌పల్లికి చెందిన బొంత వెంకటేశ్ ప్రేమించి పెండ్లి చేసుకున్నాడు. వారికి ఒక పాప, బాబు ఉన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి వెంకటేశ్ వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయమై ప్రశ్నించిన దివ్యను నువ్వు కట్నం తేలేదు, తక్కువ కులస్తురాలివి అని దూషిస్తూ ఇబ్బందులకు గురిచేస్తుండేవాడు. మానసికంగా కుంగిపోయిన దివ్య సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో తన చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి తల్లి శోభ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- 'ఇందిర సౌరగిరి జలవికాసం'పై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ త్రిపాఠి

నల్లగొండ, జూన్9: విద్యుత్ వినియోగం లేకుండా, రైతులపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ఇందిర సౌర గిరి జలవికాస పథకం ఉపయోగపడుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఇందిర సౌర గిరి జల వికాస పథకంపై ఆమె సమీక్షించి మాట్లాడారు. గతంలో ఈ పథకాన్ని ఇందిర జలప్రభ తదితర పేర్లతో అటవీప్రాంతంలో గిరిజన రైతులకు అమలు చేయడం జరిగిందని, అయితే విద్యుత్ ద్వారా బోర్లతో సాగునీటిని అందించే పద్ధతి ఉండేదన్నారు. దేవరకొండ, మిర్యాలగూడ తదితర గిరిజన ప్రాంతాల్లోని 14 మండలాల్లో సుమారు 6,800 మంది గిరిజన రైతులను ఇందిర సౌర గిరి జల వికాస పథకానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆర్‌వోఎఫ్ఆర్ కింద గిరిజనులకు పంపిణీ చేసిన భూముల్లో ఈ పథకం కింద సాగు చేసుకునే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. సమావేశంలో ఆర్టీఐ ద్వారా వచ్చిన దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్‌లు ఆదేశించారు. ప్రజావాణిలో 68 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇన్‌చార్జి డీఆర్వో అశోక్‌రెడ్డి, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఛత్రునాయక్, అధికారులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రాస్తారోకో

నార్కట్‌పల్లి జూన్ 9: మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో బ్రిడ్జి నిర్మాణం లేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రభుత్వం, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని అఖిలపక్ష నాయకులు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్, వివిధ పార్టీల నాయకులు రవి, వాసుదేవ్, అశోక్, నాగరాజు, సత్యనారాయణ, సైదులు, హరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డ్రైనేజీల్లో పూడికతీత పనులు చేపట్టాలి : మల్లేశ్

మిర్యాలగూడటౌన్, జూన్ 9 : పట్టణంలోని ప్రధాన మురికికాల్వల పూడికతీత పనులు పూర్తిగా చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీసభ్యులు డబ్బీకార్ మల్లేశ్ డిమాండ్ చేశారు. సోమవారం సీతారాంపురంలోని మురికికాల్వలను ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు, నాయకులు రవినాయక్, గాదె పద్మ, కార్యదర్శి పాండు, మాజీ కౌన్సిలర్ వీరాచారి పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

కొండమల్లేపల్లి, జూన్ 9: యువత చెడు వ్యవసనాలకు, నిషేధిత గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్‌ఐ అజ్మీరా రమేశ్ సూచించారు. సోమవారం ఎస్పీ ఆదేశాల మేరకు డీటీఆర్‌బీ బృందం మండల పరిధిలోని పెండ్లిపాకల ఎక్స్‌రోడ్డు వద్ద మత్తు పదార్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. కార్యక్రమంలో స్టార్ ఇన్‌చార్జి హెచ్‌సీ రాజు, కళాబృందం పాల్గొన్నారు.

పశువుల మాంసం తరలిస్తున్న డీసీఎం పట్టివేత

నార్కట్‌పల్లి జూన్ 9 : పశువుల మాంసాన్ని కబేళాలకు తరలిస్తున్న డీసీఎంను సోమవారం పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన 65వ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకున్నది. ఎస్సై క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తణుకు నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న మాంసం లారీ నుంచి దుర్వాసన రాగా స్థానికులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. లారీని తనిఖీ చేయగా మాంసం, వందల కొద్ది బొక్కలు ఉండడంతో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని లారీని సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



నార్కట్‌పల్లి మండలం అక్కెనపల్లి హైస్కూల్‌లో 2007-08లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లక్ష్మీనరసింహారెడ్డి, వెంకటేశం, అనంతరావు, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. -నార్కట్‌పల్లి

రోల్ మోడల్‌గా భూభారతి : మంత్రి

మిర్యాలగూడ, జూన్ 9 : భూభారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్‌గా నిలువనున్నదని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ ఆఫీసర్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదోడి కలను నెరవేర్చేందుకు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని, 90 వేల ఇండ్లను వారంలోగా గ్రౌండింగ్ చేస్తామని స్పష్టంచేశారు. ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వీరేశం, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ పాల్గొన్నారు.

కోణం శ్రీనివాస్‌కు డాక్టరేట్

చిట్యాల, జూన్ 9 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కోణం శ్రీనివాస్ గౌరవ డాక్టరేట్ అవార్డు పొందారు. తెలంగాణ ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్ సంస్థ హైదరాబాద్‌లోని అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, హాస్యబ్రహ్మ డాక్టర్ శంకరనారాయణ చేతుల మీదుగా కోణం శ్రీనివాస్ గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. విద్యారంగంలో ఆయన సేవలకు ఈ సత్కారం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి : రాజు

చందంపేట(దేవరకొండ), జూన్ 9 : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సుమారు రూ.4వేల కోట్ల బకాయిలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేయాలని కోరారు.

పేదలకు అండగా సీపీఐ

- పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గాలయ్య

చౌటుప్పల్ , జూన్ 9 : పేదలకు అండంగా ఎర్రజెండా నిలుస్తున్నదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య అన్నారు. సోమవారం చౌటుప్పల్‌లో సీపీఐ మున్సిపల్‌శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాగు, తాగు నీటి కోసం ఉద్యమిస్తూ పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మున్సిపాలిటీ కార్యదర్శిగా పగిళ్ల మోహన్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఉడుత రామలింగం ఎన్నికయ్యారు. మండల కార్యదర్శి శేఖర్‌రెడ్డి, నాయకులు రెహ్మాన్, రాములు, సుధాకర్, వెంకటేశ్, యాదయ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అన్యాయం : సీపీఎం

రామగిరి, జూన్ 9 : ఎలాంటి ఆందోళనలు చేపట్టనప్పటికీ ప్రభుత్వ ఆదేశాలంటూ ముందస్తు అరెస్టులు చేయడాన్ని సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఆవుట రవీందర్ తీవ్రంగా ఖండించారు. సోమవారం వారిని పోలీసులు ముందస్తు అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్రూం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

చందంపేట(దేవరకొండ), జూన్ 9 : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్‌ను దేవరకొండ పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టును నిరసిస్తూ శ్రీనివాస్‌గౌడ్ పోలీస్‌స్టేషన్‌లో నిరాహార దీక్ష చేపట్టారు.

ముస్లింలకు మొండి చెయ్యి : ఇలియాస్

మిర్యాలగూడ, జూన్ 9: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మంత్రివర్గంలో ముస్లింలకు స్థానం కల్పించకుండా మొండి చెయ్యి చూపిందని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎండీ ఇలియాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ముస్లిం వర్గానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్న ఆలోచన సీఎం రేవంత్‌రెడ్డికి లేదన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టో హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ముస్లింల అభివృద్ధికి ఎన్నో పథకాలు అమలుచేసినట్లు గుర్తుచేశారు. స్థానిక ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు.